ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
సోమవారం 18 నవంబరు 2024

పెండింగ్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి

జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంతసురేష్

8



బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దావ వసంతసురేష్

న్యూస్ బాక్స్

మున్నూరుకాపు యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా రమేష్

వెల్గటూర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు సంఘం యువత జిల్లా ఉపాధ్యక్షుడిగా కిషన్‌రావుపేటకు చెందిన పూదరి రమేష్ ని యమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ హబ్సిగూడలోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేతుల మీదుగా రమేష్ నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎర్ర సంజీవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెలమసంక్షేమ మండలి ఎన్నికలు ఏకగ్రీవం



ఏకగ్రీవమైన

జగిత్యాలరూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వెలమ సంక్షేమ మండలి ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు కొలుగూరి దామోదర్‌రావు, కొండపల్కల వెంకటేశ్వర్‌రావు, చీటి రామకృష్ణరావులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా అయిల్నేని సాగర్‌రావు, ప్రధానకార్యదర్శిగా దన్నపునేని వేగనుగోపాల్‌రావు, కోశాధికారిగా వెన్నమనేని కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా బండారి దివాకర్‌రావు, సురికగనేని కమలాకర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇమ్మనేని ప్రశాంత్‌రావు, ఐల్నేని రవీందర్‌రావు, కార్యవర్గసభ్యులుగా యాచమనేని అజయ్‌రావు, తాండ్ర అనిల్‌రావు, మేనేని ప్రవీణ్‌రావు,, కల్వకుంట్ల రాంప్రసాద్‌రావు, పునుగోటి సురేందర్ రావు, మేనేనిసురేందర్‌రావు, మహిళ కార్యవర్గ సభ్యులుగా బోయినిపల్లి హరిప్రియ, బల్మూరి సరళ, ఐల్నేని శ్రీలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు



జగిత్యాలలో పరీక్ష కేంద్రం తనిఖీ చేస్తున్న కలెక్టర్



జేఎన్‌టీయూలో అభ్యర్థుల హాల్‌టికెట్‌లను పరిశీలిస్తున్న సిబ్బంది

- సకాలంలో చేరుకోలేక అవకాశం కోల్పోయిన పలువురు
- పకడ్బందీ ఏర్పాట్ల మధ్య నిర్వహణ
- కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

జగిత్యాల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆదివారం తొలిరోజు గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇందులో జగిత్యాలలో 22, కోరుట్లలో 8, జగిత్యాలరూరల్ మండలం జాబితాపూర్‌లో ఒకటి, మల్యాల మండలం రామ న్నపేటలో ఒకటి, కొడిమ్యాల మండలం జెఎన్‌టీయూలో 2 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 పరీక్షలను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రెండు పేపర్లు కలిపి 10,656 మంది అభ్యర్థులకు గాను 5,563 మంది హాజరుకాగా, 5,093 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యా ప్తంగా 52.21 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందు లో పేపర్-1 పరీక్షకు 10,656 మందికి గాను 5,563 మంది హాజరు, 5,093 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా 52.21 శాతం హాజరు జరిగింది. పేపర్-2 పరీక్షకు 10,656 మందికి గానూ 5,544 మంది హాజరు, 5,112 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా 52.03 శాతం హాజరు జరిగింది. జిల్లా వ్యాప్తంగా ముగ్గురు అభ్యర్థులు కేంద్రాలకు ఆలస్యంగా చేరుకోవడం వల్ల పరీక్ష రా యకుండానే వెనుదిరిగారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాల, ఎస్‌కే ఎన్ఆర్ డిగ్రీ కళాశాల, నలంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రా లలో పరీక్షల నిర్వహణ తీరును కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. పో లీసులు బందోబస్తు నిర్వహించారు.

పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

జగిత్యాల అర్బన్, నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి) జిల్లాలో గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎస్వీ, నలంధ, ఎస్‌కెఎన్ఆర్ డీగ్రీ కళాశాలల్లో జరుతున్న పరీక్షలను సం దర్శించి, తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకబ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

●ముగ్గురు అభ్యర్థులు ఆలస్యంగా పరీక్షకు రావడంతో పోలీసులు అను మతించలేదు దీంతో ఆ ముగ్గురు పరీక్షకు దూరం అయ్యారు. పట్టణంలోని పభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి రెండు ని మిషాలు ఆలస్యంగా వచ్చిన జిల్లాలోని మట్‌పల్లి పట్టణానికి చెందిన భూ మేశ్వర్, రవీంధర్‌లను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. అలాగే ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రానికి నాలుగు నిమిషాలు ఆలస్యంగా చేరుకున్న రవళి అనే అభ్యర్థిని పోలీసులు లోపలికి అనుమతించలేదు.

జేఎన్‌టీయులో ఆలస్యంగా వచ్చి వెనుదిరిగి..

కొడిమ్యాల : మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయు ఇంజనీరింగ్ కళా శాలలో గ్రూప్ 3 పరీక్షలు మొదటి రోజు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. జేఎన్‌టీయులో రెండు పరీక్షా కేంద్రాలలో మొదటి సెంటర్‌లో 608 మంది అభ్యర్థులకు గాను 221 మంది, రెండవ సెంటర్‌లో 600 మందికి గాను 225 మంది అభ్యర్థులు హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్లు ఎస్. జగదీష్ కుమార్, సంగీత తెలిపారు. రెండు కేంద్రాలలో 1208 మంది అభ్యర్థులకు గాను 762 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. నిర్ణీత సమయం 9గంటల 30 నిమిషాల తర్వాత 10 మంది అభ్యర్థులు రెండు, మూడు ని మిషాలు ఆలస్యంగా కేంద్రానికి రాగా వారిని అధికారులు లోనికి అనుమ తించలేదు. మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో కొడిమ్యాల ఎస్సై సందీప్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కోరుట్ల : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలలో అధికారు పరీక్ష లను ప్రశాంతంగా నిర్వహించారు. పట్టణంలో పలు పరీక్ష కేంద్రాలకు న లుగురు ఆలస్యంగా రావడంలో అధికారులు అనుమతించ లేదు. పట్టణం లోని కొత్త బస్టాండ్, నందీ చౌరస్తా ప్రాంతాలలో మెట్‌పల్లి డీఎస్‌పీ అడ్డూరి రాములు ఆధ్వర్యంలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. పట్టణంలోని వి విధ పాఠశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడర్ విద్యార్థులు, పోలీసులు సేవలలో పాల్గొన్నారు. పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ కిషన్ పరిశీలలించారు.

●గ్రూప్-3 పరీక్షకు 9 నెలల గర్భిణి పరీక్షకు హాజరైంది. జిల్లా కేంద్రానికి చెందిన రీనా అనే మహిళ కథలాపూర్ మండలంలో ఓ గ్రామ పంచాతీలో కార్యదర్శిగా పని చేస్తోంది. కొన్ని నెలలు సెలవులో ఉండి గ్రూప్-3 పరీక్ష కోసం సన్నద్ధమైనా రీనా కోరుట్లలో పరీక్షకు హాజరైయింది.

మల్యాల: మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల అల్ఫోర్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 288మంది అభ్యర్థులకు గాను 100మంది మాత్రమే హాజర య్యారు. మల్యాల సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కుమార్ ఇతర అధికారులు పర్యవేక్షించారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

● ఎమ్మెల్యే సంజయ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 42, 13 వార్డులలో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్నామని అన్నా రు. డబుల్ బెడ్ రూం ఇళ్ల మౌలిక వసతుల కోసం రూ.34 కోట్లు వెచ్చించి పనులు చేయిస్తున్నామని, పట్టణంలో రూ.40 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని, రూ.9 కోట్ల పనులకు టెండర్లు పూర్తయ్యాయని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ఐదు సంవత్సరాలు ప్రతి వార్డులో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, ఏతః శరణ్, కౌన్సిలర్లు మన్సూర్, నవీద్, ఆసియా సుల్తానా, కమల్, అహ్మద్, దుమాల రాజ్ కుమార్, ఫిరోజ్, జియా, ఇమామ్, బాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శస్త్ర చికిత్స



శస్త్ర చికిత్స చేయించుకున్నవారితో ఎమ్మెల్యే

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆస్పత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాలవారి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన 15 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిర్వ హించారు. అనంతరం వారికి కంటి అద్దాలు, సరి పడే మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, డాక్టర్ విజయ్, సొల్లు సురేందర్, ఆరు ముల్ల పవన్, ప్రభాత్ సింగ్ ఠాకూర్, సురేష్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

యథావిధిగా ప్రజావాణి

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు ఇచ్చేవారు సోమవారం జరిగే ప్రజావాణికి హాజరై ఫిర్యాదు సమర్పించాలని కోరారు.

నవదుర్గ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



పూజలు చేస్తున్న మాజీ జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల అర్బన్, నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి) పట్టణంలోని గోవిందు పల్లెలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవదుర్గ పీటక్షేత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి ఆలయ నిర్మాణంలో భగస్వామ్యం అవడానికి శంకుస్థాపన స్థలంలో రాగి నాణేం, ముత్యాలు, పగడాలు వేశారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీమాన్ నంబి వేణుగోపాల్ కౌశిక్ పర్యవేక్షణలో నవదుర్గ ట్రస్ట్ నిర్వాహకులు కసూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడువాల లక్ష్మణ్, కౌన్సిలర్ సత్యం పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్ : జగిత్యాల మండలంలోని మోతె గ్రామశివారులో గల నవదుర్గా పీఠాక్షేత్రంలో అమ్మవారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆదివారం మాజీ జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుమన్‌గౌడ్, బీఆర్ఎస్ టౌన్ యూత్ సెక్రటరీ ప్రతాప్, ఆలయ నిర్వాహకులు కస్తూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అనుమల్ల చంద్రం, నవదుర్గసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన పేరుతో ఇళ్లు కూల్చడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను తొలగించడం సరి కాదని భారత సురక్ష సమితి నాయకులు అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టి వాళ్లకు నిలువ నీడ లేకుండా చేసి రాక్షసానందం పొందుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల జీవి తకాలం నివసించే సొంత ఇంటిని కూల్చివేసి వారిని రోడ్లపాలు చేయడం సరి కాదన్నారు. మూసీ బాధితులకు న్యాయం చేయడానికి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల సత్యనారాయణ, వేముల పోచమల్లు, నరెందుల శ్రీనివాస్, యడమల వెంకట రెడ్డి, బండారి మల్లికార్జున్, రాజేశ్వర్ రావు, మాశెట్టి దుబ్బరాజం, ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

వరి కొయ్యల దహనంతో భూసారానికి ముప్పు

- కలియ దున్నితే ఎన్నో ప్రయోజనాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వ్యవసాయాధికారులు

మెట్‌పల్లి రూరల్, నవంబర్, 17 (ఆంధ్రజ్యోతి) : వరి కొయ్యల దహనంతో భూసారం కోల్పోతుందని వ్య వసాయాధికారులు అంటున్నారు. వరి కోతలలో యం త్రాలను ఉపయోగించి పొలంలోనే వదిలిన గడ్డిని చేనులోనే దహనం చేయడంతో భూమిలోని అవ శేషా లు, ఖనిజ లవణాలు నశిస్తాయని పేర్కొంటున్నారు. పొలం దహనం చేయడం వలన భూసారానికి ముప్పు పొంచి ఉంటుందని మండల వ్యవసాయాధి కారి దీపిక రైతులకు అవగాహన కల్పించినా పాటిం చడం లేదు.



వరికొయ్యలకు నిప్పు పెట్టిన రైతు

పర్యావరణ కాలుష్యం.. దిగుబడులపై ప్రభావం

వరి కొయ్యలను దహనం చేయడం వలన భూసా రాన్ని కోల్పోయి, అవశేషాలు కాలపోయి ఖనిజ లవణాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. భూమికి పీ చు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతా యి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతిం టాయి. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట ది గుబడులపై ప్రభావం చూపుతుంది.

కలియ దున్నితే అధిక దిగుబడులు..

దీపిక, మండల వ్యవసాయాధికారి, మెట్‌పల్లి

వరి కొయ్యలు నేలలో కలియదున్నడం వల్ల భూసా రం పెరగడమే కాకుండా అధిక దిగుబడులు సాధించ వచ్చని మండల వ్యవసాయ అధికారి దీపిక పలు సూ చనలు చేస్తున్నారు. పొలంలోనే కలియదున్నడం వలన భూమిలో సేంద్రీయ శాతం పెరిగి దిగుబడులు పెరిగే అవకాశం ఉంది. దుక్కి దున్నే సమయంలో సూపర్ ఫా స్పెట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయన్నారు.

●వరిలో పంట అవశేషాలు కాల్చవద్దు

రాయికల్: వరిలో పంట అవశేషాలను కాల్చవద్దని మండల వ్యవసాయాధికారి పేర్కొన్నారు. పంట అవశే షాలను కాల్చడం వలన గాలిలో ఒ2 శాతం, మిథేన్ లాంటి విషవాయువులు వెలువడుతాయని, దీనివల్ల ప్ర జలు శ్వాసకోస సమస్యలు ఎదుర్కొంటారని పేర్కొన్నా రు. అవశేషాలు కాల్చినప్పుడు, అవశేషాల్లో ఉన్న నత్ర జని, భాస్వరం, ఆర్గానిక్ కార్బన్, పొటాషియం ఆవిరై పోయి భూమికి అందుబాటులో ఉండవని పేర్కొన్నా రు. రైతులు సూచనలు పాటించాలని కోరారు.

కొడిమ్యాలలో

కొడిమ్యాల : వరికోత అనంతరం పొలంలో మిగి లిన కొయ్యలను కాల్చవద్దని రైతులను ఏవో జ్యోతి కోరా రు. ఆదివారం ఏవో విలేకరులతో మాట్లాడుతూ కొ య్యలను కాల్చడంతో గాలిలలో కాలుష్యం జరుగుతుం దన్నారు. కాల్చడంతో కార్బన్‌డైఆక్సైడ్ శాతంపెరిగి, మిథే న్‌లాంటి విషవాయువులు వెలువడి ప్రజలు శ్వాస కోశ సమస్యలను ఎదుర్కొంటారన్నారు. కళ్లు మండటం, కళ్ల నుంచి నీరు కారటం జరుగుతుందన్నారు. కాల్చడం ద్వా రా ఎదుర్కొనే ఇబ్బందులను అధిగమించడానికి ఒక త డి నీటిని పొలంలో పెట్టాలన్నారు. అనంతరం సూపర్ చల్లి పద్ధతి ప్రకారం దున్నుకుంటే భూమి సారవం తంగా తయారవుతుందన్నారు.

రైతు ప్రయోజనం కోసమే కొనుగోలు కేంద్రాలు

● డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి



నేరెళ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతు ప్రయోజనం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.. ధర్మపురి మండలంలోని కమలాపూర్, నేరెళ్ల, తీగలధ ర్మారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోస పోవద్దన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి విక్రయించా లని ఆయన తెలిపారు.

మద్దతు ధర ఏ గ్రేడ్ రూ 2360, బీ గ్రేడ్ రూ 2300 ని ర్ణయించినట్లు వివరించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి పీఏసీఎస్ వైస్ చైర్మన్ షేర్ల రాజేశం, సీఈవో అయ్యోరు రాజేష్, ఏఎంసీ వైస్‌చైర్మన్ సంగ నర్సిం హులు, పాలకవర్గ సభ్యులు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, జాజాల లక్ష్మి, పెరుక రమేష్, కుమ్మరి రవి, ఎండీ రఫి యొద్దీన్, గీతాంజలి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

సెల్‌ఫోన్ కోసం గొడవ పడి బాలిక ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ విషయంలో తన తమ్ముడితో గొడవ పడిన బాలిక(17) చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్‌లోని గోదాంగడ్డకు చెందిన ఒక బాలిక శనివారం సాయంత్రం తన తమ్ముడితో సెల్‌ఫోన్ ఇవ్వాలని గొడవ పడింది. తమ్ముడు సెల్‌ఫోన్ ఇవ్వకపోవడంతో క్షణికావేశంలో ఇంట్లో ఉన్న ఇనుపపైపుకు తన చున్నీతో ఉరివేసుకుంది. కొన ఊపిరితో ఉన్న బాలికను తల్లిదండ్రులు గుర్తించి వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. బాలిక కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని రైతు మృతి


పర్శరాములు(ఫైల్)

తంగళ్లపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కేజీవీల్ ఢీకొని రైతు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామానికి చెందిన ముచ్చర్ల పర్శరాములు (30) అద్దెకు తీసుకున్న కేజీవీల్ ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా నడిపి పర్శరాములు ఢీ కొట్టాడు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన పర్శరాములుపైకి కేజీవీల్ ట్రాక్టర్ వెళ్లడంతో పర్శరాములు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే జిల్లా కేంద్రం లోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచ న మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పర్శరాములుకు భార్య కవిత, కుమారుడు రిషిత్(2) ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి రూ.35 లక్షల నష్టం

- అప్పులు తీర్చే మార్గం లేక యువకుడి ఆత్మహత్య

- రాజన్న సిరిసిల్ల జిల్లా సింగారంలో విషాదం


స్వామిగౌడ్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి భారీగా నష్టపోయాడు ఓ యువకుడు. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బండి స్వామిగౌడ్(35) తన తండ్రి లక్ష్మీనారాయణతో కలిసి మండల కేంద్రంలో పాల కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. అతడు కొన్ని రోజులుగా స్టాక్ మార్కెట్‌లో తన వద్ద ఉన్న డబ్బులు, స్వగ్రామంలోని తన ఇంటిని తాకట్టు పెట్టి మొత్తం రూ. 35 లక్షలు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాడు. ఆ మొత్తం నష్టపోయాడు. దీంతో మనస్తాపం చెంది స్వామి గౌడ్ ఈ నెల 9న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారం రోజులుగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. స్వామి గౌడ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారు. తల్లి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొట్టిన ఘటనలో ఇద్దరి మృతి

మంగళ్‌హాట్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడి నిర్లక్ష్యం అతడి ప్రాణంతో పాటు మరో వ్యక్తి ప్రాణాలను బలితీసుకుంది. ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతిచెందిన సంఘటన సుల్తాన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఎంజీబీఎస్ కాళీకబర్ ప్రాంతంలో నివాసం ఉండే రాందాస్ నైక్వాడే(32) ర్యాపిడోలో ద్విచక్రవాహనం నడుపుకుంటున్నాడు. ఈనెల 15వ తేదీ అర్ధరాత్రి తన ద్విచక్రవాహనం(ఏపీ 11ఏఎం 8139)పై రాత్రి 11.30 గంటల సమయంలో కాచిగూడ ఎక్స్ రోడ్ నుంచి కుద్బీగూడ రోడ్డు గుండా వచ్చి హెచ్‌పీ పెట్రోల్ పంప్ వద్ద తిరిగి కాచిగూడ వైపునకు యూటర్న్ తీసుకుంటుండగా అదే సమయంలో రాజన్న సిరిసిల్లా జిల్లాకు చెందిన చంద్రశేఖర్(20) తన ద్విచక్రవాహనంపై అతి వేగంగా కాచిగూడ రైల్వే స్టేషన్ రోడ్డు గుండా వచ్చి ఢీ కొట్టాడు. ఈ ఘటనలో ఇద్దరూ అపస్మారక స్థితిలో పడిపోవడంతో వెంటనే రాందాస్‌ను సీసీ ష్రాఫ్ ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చంద్రశేఖర్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అతివేగం కారణంగా ఇద్దరి ప్రాణాలు పోవడంతో ఇరు కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి.

గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం

- రూ.12 లక్షల ఆస్తి నష్టం


మంటలను ఆర్పుతున్న సిబ్బంది


ఇంట్లో అంటుకున్న మంటలు

కరీంనగర్ అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం సీతారాంపూర్ పరిధిలోని సాయినగర్ ప్రాంతంలో ఒక ఇంటిలో ఆదివారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలి మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇంటిలోని సామగ్రి, ఇతర గృహోపకరణ వస్తువులు కాలిబూడిదయ్యాయి. ఇంటి యజమాని అయిన ఏఎస్ఐ (డీసీఆర్‌బీ) రామస్వామికి గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. ఇంటిలోని ఏసీలు, ఫ్రిడ్జ్, బీరువా తదితర సామగ్రి దగ్ధమయ్యాయి. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో వంట చేసే క్రమంలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు అంటుకుని ఇల్లు మొత్తం వ్యాపించాయి. మం టలు అంటుకున్న సిలిండర్‌ను ఇంటి బయటకు తీసుకువస్తున్న క్రమం లో యజమాని రామస్వామికి అంటుకుని గాయపడ్డాడు. రామస్వామి భార్య లతకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. కరీంనగర్ అగ్నిమాపకశాఖ అధికారులు వెంటనే ఫైరింజన్‌తో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 12 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని కరీంనగర్ ఫైర్ సిబ్బంది తెలిపారు. మంటలను అదుపు చేయటంలో కరీంనగర్ లీడింగ్ ఫైర్ మెన్ మహేందర్, టి లక్ష్మారెడ్డి, బి మారుతి, ఎం రఘు, హోంగార్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వెల్గటూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్ గ్రామంలో శనివారం రాత్రి జరిగినరోడ్డు ప్రమాదంలో అంబారిపేటకు చెందిన ఆరె ల్లి విఘ్నేష్ (20) అనే యువకుడు మృతి చెందగా ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు విఘ్నేష్ అదే గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మణ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై అంబారిపేట నుండి ము త్తునూర్ వచ్చారు. ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ముత్తునూరు గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న ఎ త్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన కుండీ గోడకు ఢీకొట్టింది. ఈ సంఘటనలో వాహనం నడుపుతున్న వి ఘ్నేష్ తీవ్ర గాయాలై అక్కడిక క్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న లక్ష్మణ్‌కు స్వల్ప గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడిపై కత్తితో దాడి


గాయపడ్డ బాలుడు

పెద్దపల్లి టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో బాలుడిపై కత్తితో దాడి చేసిన ఘటన ఆదివారం చోటుచే సుకుంది. పట్టణంలోని బండారికుంటకు చెందిన చాంద్‌పాషా అనే వ్యక్తి ఆటోలో కూర్చున్న గౌస్‌బాబా(11) అనే బాలుడిపై పక్కనే ఉన్న చికెన్ సెంటర్‌లో కత్తి తీసుకువచ్చి దాడి చేసి గాయపర్చాడు బాలుడికి మెడ భాగంలో తీవ్ర గాయం కాగా స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం వైద్యులు బాలుడిని ఇంటికి పంపించారు. బాలుడి తండ్రి అనీఫ్ మామిడి తోటలు లీజుకు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. అనీఫ్ ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చేపట్టి నిందితుడిని బండారికుంటలో పట్టు కున్నారు. కేసు నమోదు చేసుకొని చాంద్ పాషాను కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. కాగా, చాంద్‌పాషా, అలీఫ్ మిత్రులు. ఇద్దరి మధ్య వివాదాల కారణంగా దాడి జరిగినట్లు తెలుస్తోంది.

చికిత్స పొందుతూ మెకానిక్ మృతి

జ్యోతినగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు చెందిన కాసు సతీష్ (40) అలియాస్ ఢిల్లీ సతీష్ అనే బైక్ మెకానిక్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. తాగుడుకు బానిసైన సతీష్ ఈనెల 15న రాత్రి తన ఇంటి మెట్లు ఎక్కుతుండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. తల వెనుక భాగంలో బలమైన గాయమైంది. చుట్టుపక్కల వారు సతీష్‌ను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ సతీష్ మృతిచెందినట్లు ఎన్టీపీసీ ఏఎస్ఐ టి.తిరుపతి తెలిపారు. సతీష్‌కు మతిస్థిమితంలేని భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

చిత్రకళలో నైపుణ్యం

క్షణాల్లోనే అందమైన చిత్రాలను అలవోలకగా వేయడం ఆయన ప్రత్యేకత. ఆ ప్రత్యేక తనే అలవాటుగా మార్చుకున్నాడు. అదే ఇప్పుడు ఆయనకు గుర్తింపు తెచ్చింది. సినిమాకు కావాల్సిన బొమ్మలు వేస్తూ అందరినీ ఫిదా చేస్తున్నాడు. కథలాపూర్ మండలంలోని భూషణరావుపేటకు చెందిన చిలువేరి కిషోర్. చిన్ననాటి నుంచే బొమ్మలు వేయడం అలవాటు చేసుకోవడంతో పెద్దయ్యాక అదే అలవాటు ఆయనను సినిమా రంగంలో పని చేసేలా తోడ్పడింది. ఐదు భాషలు రావడం వలన సినీ డైరెక్టర్లతో పరిచయం ఏర్పడి పలు సినిమాల్లో అవకాశాలు దక్కేలా చేసింది. కొన్ని సినిమాలకు కిషోర్ వేసిన చిత్రాలు ఆయనకు పలు అవార్డులు సైతం తెచ్చిపెట్టాయి.





కిశోర్ గీసిన చిత్రాలు

- మూడు భాషల సినిమాలకు స్టోరీ బోర్డుల రూపకల్పన
- డాక్యుమెంటరీలతో పల్లెల్లో చైతన్యం
- ప్రముఖ దర్శకుల సినిమాలకు బొమ్మలు
- అద్భుత ప్రతిభకు అవార్డులు

కథలాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : కుంచె పట్టిందే తడవుగా క్షణాల్లో ప్రతిరూపాలను ప్రతిబింబింపజేస్తూ అద్భుత ప్రతిభను కనబరిచి అబ్బురపరుస్తున్నాడు కథలాపూర్ మండలంలోని భూషణరావుపేటకు చెందిన చిలువేరి కిషోర్. చిన్ననాడే చిన్న బొమ్మలను వేయడం అలవాటు చేసుకున్న కిషోర్ తన కంటూ ప్రత్యేకత చాటుకోవాలనే తపనతో ఎంతో సాధన చేశాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి నప్పటికీ హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జేఎన్‌టీయు)లో 1997లో ఫైన్ ఆర్ట్‌లో డిగ్రీ పట్టా పుచ్చుకున్నాడు. క్షణాల్లోనే అందమైన చిత్రాలను అలవోలకగా వేయడం అలవాటు చేసుకున్నాడు.

డాక్యుమెంటరీల నుంచి భారీ చిత్రాల దాకా..

సినిమాలకు కథా వస్తువు ఎంత అవసరమో డైరెక్టర్ ఇచ్చే సన్నివేషాలకు సంబంధించిన బొమ్మలు అంతే అవసరం. ఆ స్టోరీ బోర్డులే సినిమాకు అందమైన కళను తెచ్చిపెడతాయి. కిషోర్ మొదట కామిక్ చిత్రాలకు బొమ్మలు వేయడంతో తన ప్రస్థానాన్ని ఆరంభించారు. చదువు పూర్తికాగానే చెన్నైలోని రాజ్ కమల్ ఫిల్మ్ కంపనీలో మూడేళ్లు ఉద్యో గం చేశా డు. కమల్‌హాసన్, ప్రియదర్శన్, అశోక్ మెహతా, సంతోష్ శివన్, సింగీతం శ్రీనివాసరావు వంటి ప్రముఖ దర్శకులు రూపొందించిన సినిమా లకు అద్భుతమైన చిత్రాలు వేసి ఔరా అనిపించాడు. ముంబాయిలో పేరొందిన కాస్ట్యూమ్ డిజైనర్ మనీ ష్ మల్హోత్రా వద్ద పనిచేసి చైనాగేట్, పుకార్, పానిక్, డెత్‌రోల్, క్రొకోడైల్ 2 వంటి ఇంగ్లీష్ సినిమాలకు చిత్రాలు వేసి మెప్పు పొందాడు. తెలుగు ఇండస్ట్రీస్‌లో అంజి, ఒక్కడు, శ్రీఆంజనేయం, ఐతే, ఈశ్వర్ వంటి చిత్రాల డైరెక్టర్లకు సన్నివేశాల చిత్రాలను వేశాడు. ప్రస్తుతం యాంకర్ ప్రదీప్ నేతృత్వంలో నితిన్- భరత్ డైరెక్టర్లతో రూపొందిన అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి..సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

షార్ట్ ఫిలింలకు అవార్డులు

బాలల హక్కులు, చదువు నేపథ్యంలో కిషోర్ బాల భారతి పేరిట రూపొందించిన షార్ట్ ఫిలింకు యూనిసెఫ్ అవార్డు రాగా అప్పటి దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అవా ర్డు అందుకున్నారు. ఈ ఫిలింను దూరదర్శన్‌లో ప్రసారం చేశారు. వృద్ధ దంపతుల పట్ల పుట్టిన వారు చూపే నిర్లిప్తత నేపథ్యంలో సాగే ఎవరికెవరు డాక్యుమెంటరీ ఆలోచింపజేసింది. స్టెతస్కోప్ ... ఓ చిన్ని గుండె చప్పుడు.. షార్ట్ ఫిలిం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రదర్శించారు. 2007లో అప్పటి కలెక్టర్ ప్రశంసా పత్రం అందించి సన్మానించారు. తన చిత్రకళా ప్రదర్శనను గుర్తించిన శివకార్తికేయ ఫిల్మ్స్ సంస్థ కొత్త సినిమాకు అవకాశం కల్పించింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...

చిలువేరి కిషోర్, చిత్రకారుడు



బాల్యంలో బొమ్మలు వేయడాన్ని చూసిన తల్లి దండ్రులు ఆ కళ పట్ల ఉన్న మక్కువతో ప్రోత్సహిం చారు. పట్టుదలతో హైదరాబాద్ లో ఫైన్ ఆర్ట్స్‌లో డిగ్రీ చేశాను. హిందీ, మరాఠీ, ఇం గ్లీష్, మలయాళం, తమిళం వంటి భాషలు రావడం వల్ల సినీ డైరెక్టర్లతో పరిచయాలు ఏర్పడి సినీ రంగం వైపు వెళ్లాను. నిర్మాతలు ఇచ్చే పారితోషికంతో కుటుం బాన్ని పోషిస్తున్నాను. డైరెక్టర్లు సన్నివేశాన్ని చెప్పగానే వెంటనే బొమ్మ వేసి కెమెరామెన్‌కు అందజేస్తాం. అదే కోణంలో కెమెరామెన్ ఆ సన్నివేశాన్ని చిత్రీకరిస్తాడు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

జగిత్యాలరూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శివసాయి రెసిడెన్సిలో ఆదివారం జగిత్యాల జిల్లా మాల సంఘ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాలలు పెద్దఎత్తున మాలల సింహగర్జనకు హాజరై మాలల ఐక్యత చాటాలని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయనాయకుడు పసుల రాంమూర్తి, జేఏసీ నాయకుడు నకుమల్ల లక్ష్మీనారాయణ, మాలసంఘ నాయకులు బొల్లం విజయ్, బండశంకర్, మద్దెల నారాయణ, కారంగుల వసంతరావు, ముద్దం ప్రభాకర్, చిత్తారి ప్రభాకర్, మ్యాదరి శ్రీహరి, పులిగోవర్ధన్, కంటె అంజయ్య, కొప్పుల వెంకటరమణ, కాయితీ శ్రీనివాస్, కడమండకమలాకర్, నర్ర రాజేందర్, సతీష్, హర్ష, మల్లేష్, రాజేందర్, అశోక్, నరేష్, సుమన్, పాల్గొన్నారు.

టాస్క్ పోరాట ఫలితమే వృద్ధుల సంరక్షణ పాలసీ


సమావేశంలో మాట్లాడుతున్న హరి అశోక్ కుమార్

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పోరాటం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని టాస్క్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ, సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టానికి సవరణలు చేయాలని, ప్రధాన మంత్రి లక్షలాది పోస్టు కార్డు పంపి చేసిన ఉద్యమ కార్యాచరణ ఫలితంగా ఈ నెల 16న కేంద్ర సామాజిక, న్యాయ కార్యదర్శి వృద్ధ సంరక్షణ పాలసీని రూపొందించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కార్యక్రమంలో గౌరిశెట్టి విశ్వనాథం, హన్మంత్ రెడ్డి, వెలుముల ప్రకాష్ రావు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

మల్యాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నూకపల్లికి చెందిన సైదల నరేందర్ అలియాస్ నరేశ్(25) అనే యువకుడు కొన్నాళ్లుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి హన్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి


రాజన్న ఆలయంలో పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

వేములవాడ కల్చరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి ఈ నెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆలయ పరిసరాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి దర్శనం చేసుకునేందుక వీలుగా ఉండేందుకు క్యూలైన్‌లను పరిశీలిం చారు. పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సీఐ వీరప్రసాద్, రాజన్న ఆలయ ఈఈ రాజేష్ ఉన్నారు.

వేములవాడలో పోలీసుల తనిఖీలు


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు


వేములవాడ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆదివారం వేములవాడ పట్టణంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 20వ తేదీన వేములవాడలో పర్యటించనున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలను విస్తృతం చేశామని, ప్రజలు సహకరించాలని కోరారు.

చందుర్తి: మండలంలోని మూడపల్లిలో కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి ఏఎస్సై బాపు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల యజమానులకు జరిమానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఏఎస్సై బాబు సూచించారు.

రోడ్డున్నా బస్సులు కరువు

- మహాలక్ష్మి పథకానికి నోచుకోని మహిళలు - రాకపోకలకు గ్రామస్థుల ఇబ్బందులు

- పట్టించుకోని సంబంధిత అధికారులు - చర్యలు తీసుకోవాలని వినతి


అబ్బాపూర్ తారురోడ్డు

గొల్లపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల తారు రోడ్ల పరిస్థితి. గతంలో కోట్ల ప్రజాధనం వెచ్చించి వేయించిన తారు రోడ్ల పై ఆర్టీసీ బస్సులు నడవక అలంకార ప్రాయంగా మారాయి. రాష్ట్రం అంతా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం తమకు ఎందుకు వర్తించదు అంటూ ఆయా గ్రామాల మహిళలు వాపో తున్నారు. ఇప్పటివరకు మండలంలోని వెంగళాపూర్, మల్లన్నపేట, శంకర్రావు పేట, నందిపల్లె, అబ్బాపూర్, తదితర గ్రామాల ప్రజలు ఇప్పటివరకు పల్లె బస్సులను ఎరగకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల నుంచి నిత్యం ప్రజలు, రైతులు, విద్యార్థులు ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసా గిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను నడపకపోవడంతో ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతోంది. దీతో ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారుల నిర్లక్ష్యవైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికి పట్టించుకున్న నాథులు కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

- అలంకార ప్రాయంగా తారు రోడ్లు ..

ఆయా గ్రామాలకు కోట్లాది ప్రజా ధనాన్ని వెచ్చించి ప్రభుత్వాలు గతంలో విశాలమైన తారు రోడ్లను వేసినప్పటికి ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులను అధికారులు నడపకపోవడంతో రోడ్లన్నీ అలంకార ప్రాయంగా మారాయి. ప్రజా రవాణా సౌకర్యానికి తా రు రోడ్లు ఉపయోగపడుతున్నప్పటికి ప్రజలను రవాణా చేయడానికి ఆర్టీసీ బస్సులను నడపకపోవడం సమంజసం కాదని ప్రజలు వాపోతున్నారు.

- ఆటోవాలాల అధిక వసూళ్లు..

ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేకపోవడంతో దిగువ, పేద, మధ్య తరగతి మహిళలు ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు ఆటోలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. దీనిని అదనుగా తీసుకుని ఆటోవాలాలు ప్రజల నుంచి అధికంగా వసూలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. రాత్రి సమయాల్లో అయితే, మరింత అధికంగా వసూలు చేస్తూ సోమ్ము చేసుకుంటూ తమ జేబులను గుల్ల చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు బస్సులు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డిపోలో బస్సుల కొరత

జగిత్యాల ఆర్టీసీ డిపోలో బస్సుల కొరత మూలంగానే కొన్ని గ్రామాలకు బస్సులను నడపటం లేదు. రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ప్రజా రవాణాకి అవకాశం ఉన్నప్పటికీ బస్సుల కొరత వెంటాడుతోంది. ఉన్న బస్సులు పాత రూట్లకే సరిపోతున్నాయి. కొత్త రూట్లకు నడపాలంటే అదనపు బస్సులు అవసరం. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వం కొత్త బస్సులను మంజూరు చేయగానే బస్సుల సౌకర్యం కల్పిస్తాం.

- సునీత, జగిత్యాల డిపో డీఎం

ఆర్టీసీ బస్సులను నడపాలి..



తమ గ్రామానికి ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ బస్సును నడపలేదు. ప్రధాన రహదారి నుంచి సుమారు 3 కిలో మీటర్ల మేర కాలి నడకన లేదా, ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఉదయం పూట ఇతర గ్రామాలకు వెళ్లి, పాలు, కాయగూరలు విక్రయించుకోవటానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రోడ్లు వేశారే తప్ప బస్సులను నడపడం అధికారులు మరిచిపోయారు. గ్రామాలకు బస్సులను నడపాలి.

-రాజు రాజయ్య, అబ్బాపూర్

ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ రాష్ట్ర పోటీల్లో

ఓవరాల్ చాంపియన్‌గా కరీంనగర్



అథ్లెటిక్స్ రాష్ట్ర ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 అథ్లెటిక్స్ ఓవరాల్ చాంపియన్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు నిలిచింది. ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఖమ్మంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన బాల బాలికల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పలు అంశాల్లో బంగారు, రజత పతకాలను సాధించి రాష్ట్రస్థాయిలో ఓవరాల్ చాంపియన్లుగా నిలిచారు. ఈ పోటీల్లో 100 మీటర్ల పరుగులో జి నక్షత్ర బంగారు పతకం, 200 మీటర్ల పరుగులో సమీరా బంగారు, 400 మీటర్ల పరుగులో జాహ్నవి బంగారు, 80 మీటర్ల హర్డిల్స్‌లో జి సాయి చైతన్య బంగారు, బాలికల 80 మీటర్ల హర్డిల్స్‌లో జి నక్షత్ర బంగారు, ఆస్విన్ బేగం రజత పతకాలను సాధించారు. కాగా 400 మీటర్ల రిలేలో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు బంగారు పతకాన్ని సాధించింది. బాలుర జట్టు కాంస్య పతకాన్ని సాధించింది. అలాగే 600 మీటర్ల పరుగులో సమీరా రజత పతకం, 200 మీటర్ల పరుగులో జాహ్నవి రజత పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్లుగా నిలిచారు. ఈ జట్టుకు కోచ్‌గా పూదరి రమేష్, మేనేజర్‌గా రవీందర్ వ్యవహరించారు. రాష్ట్ర చాంపియన్లుగా నిలిచిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులను కరీంనగర్ డీఈవో సీహెచ్‌వి జనార్దన్‌రావు, కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి బి వేణు గోపాల్, డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్, క్రీడా పాఠశాల కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు. కాగా జాతీయస్థాయి పోటీలకు బాలుల విభాగంలో ఎం. సాయిచైతన్య (కరీంనగర్) బాలికల విభాగంలో జి నక్షత్ర (కరీంనగర్) ఎండీ సమీరా (కరీంనగర్), ఎండీ ఆస్మిన్(కరీంనగర్) ఎన్నికయ్యారు.

హైదరాబాద్ క్రికెట్ జట్టుకు శ్రీవల్లి ఎంపిక



కట్ట శ్రీవల్లి

కరీంనగర్ స్పోర్ట్స్/ ఇల్లంతకుంట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌కు చెందిన కట్ట శ్రీవల్లి హైదరాబాద్ క్రికెట్ జట్టుకు (హెచ్‌సీఏ) ఎంపికైంది. ఉమ్మడి జిల్లా నుంచి క్రికెట్ పోటీలకు ఎంపికైన మొదటి మహిళా క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీపురంకాలనీకి చెందిన కట్ట ఉమారాణి లక్ష్మారెడ్డిల చిన్న కూతురు కట్ట శ్రీవల్లి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో డిసెంబర్ 4న జరగనున్న వన్డే క్రికెట్ పోటీల్లో శ్రీవల్లి ఆడనుంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన పలు హెచ్‌సీఏ క్రికెట్ పోటీల్లో తన ఫాస్ట్ బౌలింగ్‌తో అత్యధిక వికెట్లు తీసి మొదటి స్థానంలో నిలిచింది. దీంతో మహిళల సీనియర్ సెలక్షన్ కమిటీ ఆమెను జాతీయ పోటీలకు ఎంపిక చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని ఉప్పల్ ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసెంబర్ 4న జరగనున్న బీసీసీఐ సీనియర్ మహిళల వన్డే ట్రోఫీలో ఆడనున్న హెచ్‌సీఏ హైదరాబాద్ జట్టుకు ఫాస్ట్ బౌలర్‌గా శ్రీవల్లిని ఎంపిక చేశారు. ఈసందర్భంగా శ్రీవల్లిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగంరావు, ఎన్ మురళీధర్‌రావు, ఉపాధ్యక్షులు పి మనోహర్‌రావు, కె మహేందర్‌గౌడ్, కోశాధికారి శ్రవణ్ కుమార్, కోచ్‌లు డి శ్రీనివాస్, శ్రావణ్, కిరణ్, వరుణ్ అభినందించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కోరుట్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో జరిగిన అండర్ 19 తైక్వాండ్ కరాటే పోటీలలో కోరుట్ల విద్యార్థులు రాణించి బంగారు, క్యాంస పతకా లను సాధించారు. పట్టణంలోని మాస్టో కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోడ నందిని విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాడెంట్ రాజేష్‌లు తెలిపారు. అదే విధంగా పీఆర్‌బీఎం కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి మారంపల్లి రోహిత్ రాణించి క్యాంస పతకం సాధించినట్లు కళశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులను కళాశాల నిర్వహుకులు సన్మానించి అభినందించారు.



మహిళలకు ఫౌండేషన్ ద్వారా కుట్టుమిషన్లు అందజేత

రామగుండం నియోజకవర్గంలోని పలువురికి వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సేవలందిస్తోంది. నిరుపేదలు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థికంగా చేయూతనందిస్తూ అండగా నిలుస్తోంది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా విదేశాల్లో ఉంటున్న వ్యాళ్ల హరీష్‌రెడ్డి నిరుపేదలకు సేవ చేయాలన్న ధ్యేయంతో వీహెచ్‌ఆర్ ఫౌండేషన్‌ను స్థాపించారు. స్వంత ఊరిలో ప్రభుత్వ పాఠశాలకు తరగతి నిర్మాణంతో మొదలైన ఫౌండేషన్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాయి. జిల్లాలో ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తామంటున్నారు సంస్థ నిర్వాహకులు.

సామాజిక సేవలో వీహెచ్‌ఆర్

గ్రామం నుంచి నియోజకవర్గం దాకా విస్తరించిన సేవలు

నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఫౌండేషన్



మారెడుపల్లి ప్రభుత్వ పాఠశాలలో రూ.4లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గది

వీహెచ్‌ఆర్ సేవల్ని రాష్ట్రమంతటా విస్తరిస్తాం..



వ్యాళ్ళ హరీష్‌రెడ్డి, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు

సొంతూరికి సేవ చేయాలన్న సంకల్పంతో ఫౌం డేషన్‌ను ప్రారంభించాను. తరగతి గది నిర్మాణం మొదలుకొని గడిచిన ఐదేళ్లలో రామగుండం నియోజక వర్గంలోని నిరుపేదలకు ఎన్నో రకాల సేవలను అందించాను. మా సేవలను రాష్ట్రమంతటా విస్తరించి వీలైనంత మందికి స్వచ్ఛందంగా సేవలందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాను.

నిరుపేదలకు అండగా నిలుస్తాం..



సిగిరి రాము, వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఇన్‌చార్జి

గత ఐదేళ్లుగా రామగుండం నియోజకవర్గంలో నిరుపేదలకు ఫౌండేషన్ ద్వారా సేవలను అందిస్తున్నాం. ఫౌండర్ వ్యాళ్ల హరీష్‌రెడ్డి ఆదేశాల మేరకు నిరుపేదలు, మెడిసిన్ విద్యార్థి, విద్యార్థులు, అనారోగ్యం బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ కార్యకర్తగా సామాజిక సేవ చేయడం సంతోషంగా ఉంది.

కోల్‌సిటీటౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుకు సాగుతున్నది. ఉమ్మడి రామగుండంలోని ప్రస్తుత పాలకుర్తి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన వ్యాళ్ల రాంరెడ్డి-అనసూయల కొడుకు వ్యాళ్ల హరీష్‌రెడ్డి (ఎన్ఆర్ఐ) వీహెచ్‌ఆర్ ఫౌండేషన్‌ను స్థాపించి నిస్సహాయులు, వృద్ధులు, దివ్యాంగులు, అనాథ పిల్లలకు, ఉన్నత విద్యకు అర్హులై ఆర్థికంగా చితికిపోయిన ఎంతో మంది విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఉన్నత చదువులు చదివి వీదేశాల్లో ఉంటున్న హరీష్‌రెడ్డి చిన్నతనంలో తనలో కలిగిన సేవా భావంతో వీహెచ్ ఆర్ సంస్థ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వగ్రామమైన మారేడుపల్లిలోని అరకొర తరగతి గదులతో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.4లక్షలతో తరగతి గది నిర్మించడంతో మొదలుపెట్టి నిరుపేద విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, కుర్చీలు అందజేయడం, గ్రామ యువతకు లైబ్రరీని ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. సొంత ఊరికే కాకుండా రామగుండం నియోజకవర్గంలో వ్యాప్తంగా వీహెచ్‌ఆర్ సభ్యులతో సేవలు అందిస్తున్నారు. నిరుపేద మెడికల్ విద్యార్థి దర్విన్‌కు ప్రతి సంవత్సరం ఖర్చుల నిమిత్తం రూ.36 వేలు సంస్థ అందజేస్తున్నది. అలాగే మహిళలకు కుట్టుమిషన్లు అందజేయడంతో పాటు రోడ్డు ప్రమాదంలో మరణించిన స్థానిక తెలంగాణ ఉద్యమ కారుడి కుమారుడి చదువుల కోసం ఏటా రూ.30వేల ఆర్థిక సహాయం అందిస్తున్నది. అలాగే గోదావరిఖనిలోని గురుకుల పాఠశాలకు ఫ్యాన్లు, పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ప్రత్యేక లైబ్రరీలు ఏర్పాటు, క్యాన్సర్, ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నది.

భూ సేకరణకు రూ. 15 కోట్లు విడుదల

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ 2 ఫేజ్ 1లో భాగంగా మిగిలిపోయిన పనుల భూసేకరణ కోసం 15 కోట్ల రూపాయలు విడుదలైనట్లు వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ పరిధిలోని శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ 2 ఫేజ్ 1 లో భాగంగా మిగిలిపోయిన భూసేకరణ కోసం, బోరు బావుల నష్టపరిహారం కోసం 5 కోట్ల నిధులను ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని తెలిపారు. కోనరావుపేట మండలం లచ్చపేట తండా రిజర్వాయర్ భూసేకరణ కోసం, వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ కోసం 5 కోట్ల నిధులు విడుదల అయ్యాయని వెల్లడించారు. కథలాపూర్, మేడిపల్లి, బీమారం మండలాల ప్రజల వరద ప్రదాయని అయిన కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువ నిర్మాణం కోసం భూసేకరణ నిమిత్తం మరో 10 కోట్లు నిధులు జగిత్యాల జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొన్ని రోజుల క్రితం తనతోపాటు సాగునీటిపారుదల శాఖ ఈఎన్ సి నేతృత్వంలో అధికారుల బృందం ప్రాజెక్టుల సందర్శన సందర్భంగా ప్రజలు, రైతులు నష్టపరిహార విషయమై పలుమార్లు విన్నవించారని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల కలెక్టర్ ఖాతాలో 10 కోట్ల రూపాయలు, సిరిసిల్ల కలెక్టర్ ఖాతాలో ఐదు కోట్ల రూపాయలు మొత్తం 15 కోట్ల రూపాయలను జమ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం మన ప్రాంతంలోని ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడంతో రైతులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని, వివిధ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులు, ప్రజలు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా ఎన్నిసార్లు విన్నవించుకున్న నిధులు విడుదల కాలేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మన ప్రాంత ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. 15 కోట్ల రూపాయలను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

నేతన్నలకు ఉపాధి కల్పించాలి



సిరిసిల్లలో మాట్లాడుతున్న మూషం రమేష్

సిరిసిల్ల రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నేతన్నల ఆత్మహత్యలను నివారించాలని, ఉపాధి కల్పించి వర్కర్ టు ఓనర్ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో ఈ నెల 19, 20 తేదీల్లో సీపీఎం జిల్లా స్థాయి మూడో మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకుడు కూరపాటి రమేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం నుంచి బీవైనగర్‌లోని షాదీఖానా వరకు భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటా యన్నారు. ఈ నెల 20న వేములవాడలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి కల్పించడంతో పాటు వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రారంభించి మరమగ్గాల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, సూరం పద్మ, పట్టణ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్, రమేష్, చంద్ర పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

తిమ్మాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రాకట్ల కిషన్(42) ఆదివారం ప్రమాదవశాత్తు గ్రామంలోని వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. ఎస్సై తాండ్ర వివేక్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కిషన్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ధర్మపురిలో భక్తుల సందడి



గోదావరి నది వద్ద హారతి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో ఆదివారం కార్తీక భక్తుల సందడి నెలకొంది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. నరసింహుడి ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేశ్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు.

- వైభవంగా గోదావరి హారతి

కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి పదహారవ రోజు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది గోదావరి వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య విశేష పూజలు చేసి నదీ మాతకు హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

- టీవీ సీరియల్ నటుడు పూజలు

లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని టీవీ సీరియల్ నటుడు మొగిలి రేకులు ఫేం సెల్వరాజ్ ఆదివారం సందర్శించారు. ఆలయం వద్ద ఆయనకు వేదపండితులు, అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు అందించి సత్కరించారు.



సెల్వరాజ్‌కు స్వామి శేష వస్త్రం బహూకరిస్తున్న ఆలయ ఉద్యోగి



కోటిలింగాల వద్ద గోదావరిలో స్నానాలు చేస్తున్న భక్తులు

కిటకిటలాడిన కోటిలింగాల

వెల్గటూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కోటిలింగాలలో ఆదివారం కార్తీక సందడి నెలకొన్నది. ఆదివారం సెలవు దినం కావడంతో గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి కోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు కుటుంబంతో కలిసి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన భక్తులు పార్వతీ కోటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు నాగరాజుశర్మ, సంజీవ్‌శర్మలు భక్తులచే స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు.

రాజన్న క్షేత్రంలో భక్తుల సందడి



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి సుమారుగా 50 వేల మంది వరకు భక్తులు తరలివచ్చారు. ఆదివారం తెల్లవారు జామునుంచే భక్తులు ఆయా క్యూలైన్‌ల ద్వారా కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలను ఆచరించారు. అనంతరం పార్వతి పరమేశ్వరులను దర్శించుకున్నారు.

- సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయాధికారులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలు దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కళాభవన్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



భక్తులతో కిక్కిరిసిపోయిన రాజన్న ఆలయం, ప్రాంగణం

మాల,మాదిగల మధ్య వైషమ్యాలు పెంచొద్దు

కొడిమ్యాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మాల, మాదిగల మధ్య వైషమ్యాలను పెంచవద్దని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. జిల్లాలో ప్రారంభమైన మాల మహానాడు పాదయాత్ర ఆదివారం రాత్రి కొడిమ్యాలకు చేరుకుంది. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సుధాకర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలో సోదర భావంతో ఉన్న మాల మాదిగల మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టి పాలకులు వైషమ్యాలు సృష్టిస్తున్నారని సుధాకర్ అన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబరులో ప్రారంభమైన పాద నేటి వరకు 600 కిలోమీటర్ల వరకు కొసాగిందన్నారు. కృష్ణమాదిగ వర్గీకరణ అంశాన్ని పక్కన పెట్టి రిజర్వేషన్ల పెంపు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం కలిసి రావాలని కోరారు. ప్రధాని నరేంద్రమోదీ అంబేద్కర్ వాదాన్ని పాతిపెట్టి మను వాదాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, ఆసాది పురుషోత్తం, వెన్న రాజు, జిల్లా నాయకులు కాడె శంకర్, పొనగంటి రాజన్న అల్ల వెంకన్న, మండల నాయకులు కాయిత రాజు, గుమ్మడి సత్యం, రావుల నర్సింగ రావు, బండి లక్ష్మీరాజం, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



వ్యవసాయ బావి గడ్డపై నిలిచిపోయిన ప్రైవేటు బస్సు

త్రుటిలో తప్పిన ప్రమాదం

- ఒక్కసారిగా బ్రేక్ వేసిన డ్రైవర్ - వ్యవసాయ బావి వద్ద నిలిచిన ప్రైవేటు బస్సు

సిరిసిల్ల రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చంద్రంపేట బైపాస్ జంక్షన్‌లో ఆదివారం త్రుటిలో ప్రమాదం తప్పింది. కామారెడ్డి నుంచి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే వివాహ వేడుకకు పెళ్లి బృందం ప్రైవేటు బస్సు చంద్రం పేట జంక్షన్ వైపు వస్తోంది. ముందున్న వాహనాలు ఒక్కసారిగా ఆగిపోవడంతో డ్రైవర్ గమనించి బ్రేక్ వేశాడు. పక్కనే ఉన్న వ్యవసాయ బావి గడ్డె పైకి వచ్చి నిలిచిపోవడంతో ముప్పు తప్పింది. అధికారులు జంక్షన్‌లో స్పీడ్ బ్రేకర్లు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మిడ్‌మానేరు నిర్వాసితులకు 4,696 ఇందిరమ్మ ఇళ్లు

కరీంనగర్ అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మన్వాడ గ్రామంలో నిర్మించిన మిడ్ మానేరు నిర్వాసితులకు 4,696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. మానేరు నదిపై 2 లక్షల హెక్టార్లకు సాగు నీటిని అందించడం కోసం మిడ్‌మానేరు ప్రాజెక్టుకు 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ శంకుస్థాపన చేసింది. నాటి ప్రభుత్వం సహాయంతో ప్రాజెక్టు పూర్తయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నివాసాలు కోల్పోయిన 10,683 కుటుంబాలకు గతంలో 5,987 ఇండ్లు మంజూరు అయ్యాయి. మిగతా నిర్వాసితుల పక్షాన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కలిసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మిడ్ మానేర్ నిర్వాసితులకు 4,696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు వ్యక్తం చేసినట్లు డీసీసీ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

సీసీఐ పత్తి కొనుగోళ్లకు మోక్షమెప్పుడో..?

● జిల్లాలో ఉన్నది ఒకే ఒక సీసీఐ కేంద్రం
● ఆ ఒక్కటీ ప్రారంభం కాక రైతుల ఇబ్బందులు
● రైతులను దోచుకుంటున్న ప్రైవేట్ వ్యాపారులు
● అవసరాలకు అమ్ముకొని నష్ట పోతున్న రైతులు

వెల్గటూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీసీఐ పత్తి కొనుగోళ్లకు ఎప్పుడు మోక్షం లభిస్తుందోనని రైతులు ఎదిరి చూస్తున్నారు. సీసీఐ కేంద్రంలో పత్తి కొనుగోళ్ల ప్రారంభం కాక రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంట మద్దతు ధర లభించక దళారుల పాలు అవుతోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రం ప్రారంభం కాకపోవడంతో దళారులు ఆడింది ఆటగా సాగుతోంది. తప్పని పరిస్థితుల్లో వ్యాపారులకు పత్తిని అమ్మి రైతులు మోసపోతున్నారు. కంటికి రెప్పలా పంటను కాపాడుకొని పత్తి పండించిన రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని చిల్లర కాంటాల ద్వారా వ్యాపారులు దోచుకుంటున్నారు. పత్తి పంట సాగు చేసిన రైతులకు పెట్టుబడి పెరిగింది కానీ దిగుబడి తగ్గింది. పంట చేతికి వచ్చాక అమ్ముకోవడానికి మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చిలర్ల కాంటాలను, అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

● జిల్లాలో ఒకే ఒక కేంద్రం

జిల్లాలో ఒకే ఒక సీసీఐ కేంద్రం ఉంది. అదీ ఉమ్మడి వెల్గటూర్ మండలం కొత్తపేట లోని శాతవాహన జిన్నింగ్ మిల్లు. ఇప్పటి వరకు కొత్తపేట సీసీఐ కేంద్రంలో పత్తి కొను గోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు పత్తిని దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని పలువురు వ్యాపారులు చిల్లర కాంటాలు ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు టాటా ఏస్, బొలెరో వాహనాల్లో గ్రామాలలో తిరిగి పత్తిని కొంటున్నారు. ఈక్రమంలో తూకంలో మోసం చేయడం, ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉన్న పత్తికి క్వింటాల్‌కు రూ.7,521లు మద్దతు ధర ప్రకటించినప్పటికీ ప్రైవేట్ వ్యాపారులు రూ.5,500 నుంచి రూ.6,500లు మాత్రమే పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ప్రైవేట్ వ్యాపారి వ్యాన్‌లో లోడ్ చేసిన పత్తి

● కేంద్రం ప్రారంభానికి కొర్రీలు

టెండర్ దశ పూర్తి అయినప్పటికీ కొత్తపేట శాతవాహన జిన్నింగ్ మిల్లులో కొన్ని సౌకర్యాలు లేవనే నెపంతో వరంగల్ సీసీఐ బ్రాంచ్ సంబంధిత అధికారులు కొర్రీలు పెట్టి నోటిఫైడ్ చేయలేదని మిల్లు యజమానులు ఆరోపిస్తున్నారు. మిల్లు యజమానులు సౌకర్యాలు మెరుగు పరుచుకొని సంబంధిత అధికారులకు తెలియజేస్తే అప్పుడు అధికారులు పరిశీలించి మిల్లు నోటిఫైడ్ చేయనున్నారు. ఈ తతంగం పూర్తికావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. తద్వారా సీసీఐ కేంద్రం ప్రారంభం కూడా మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

● పూర్తి కావస్తున్న మొదటి దశ పత్తి తీత

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 27 వేల ఎకరాలలో రైతులు పత్తి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున 2700 మెట్రిక్ టన్నుల మేర పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కానీ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తోందని రైతులు అంటున్నారు. మొదటి విడత పత్తితీత దాదాపుగా పూర్తి కావస్తోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 మె ట్రిక్ టన్నుల మేరకు పత్తి రైతుల చేతికి వచ్చినట్లు అం చనా. అయితే పలువురు రైతులు పత్తి ఆరబెట్టి అమ్మ డానికి సిద్ధం అయ్యారు.

● సీసీఐ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడతాం

చంద్ర ప్రకాష్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి

పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలో కొత్తపేట పత్తి మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. త్వరలోనే సీసీఐ కేంద్రం ప్రారంభించి రైతులను ఆదుకుంటాం. 8 నుండి 12 శాతం లోపు తేమ ఉండే పత్తికి రూ.7521ల మద్దతు ధర అందేలా చూస్తాం.

● చిల్లర కాంటాలు నమ్మవద్దు

అజీజ్ పాషా, జిల్లా తూనికలు, కొలతల అధికారి

ప్రైవేట్ వ్యాపారుల చిల్లర కాంటాలు ప్రామాణికంగా ఉండవు. రైతులు చిల్లర కాంటాలను నమ్మి మోసపోవద్దు. గ్రామాలలో చిల్లర కాంటాలు, మొబైల్ కాంటాలను ఉపయోగించి పత్తి రైతులను మోసం చేస్తున్నట్లు మాకు ఫిర్యాదులు అందుతున్నాయి. సర్టిఫైడ్ వ్యాపారులు మాత్రమే పత్తి కొనుగోళ్లు జరపాలి. రైతులను మోసం చేస్తున్న వారిపై పోలీసుల సహకారంతో చర్యలు చేపడతాం.

తిమ్మాపూర్ చిన్నారికి నాట్య దేవత అవార్డు

ధర్మపురి, నవంబరు, 17 (ఆంధ్రజ్యోతి) ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి వావిలాల సోనాక్షికి నాట్య దేవత అవార్డు లభించింది. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని వీఅండ్‌టీ కాలనీ సెంటర్‌లో నాలుగేళ్లుగా సోనాక్షి భరత నాట్యం నేర్చుకుంటుంది. తమిళనాడులోని కాంచిపురం ఏకాంబేశ్వర్ ఆలయంలో ఇటివల ఇంటర్ నేషనల్ క్లాసికల్ భరత నాట్యం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్నారి సోనాక్షి అత్యంత ప్రతిభ కనభరిచి నాట్య దేవత అవార్డు కైవసం చేసుకుంది. చిన్నారి సోనాక్షిని పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

మహిళ వైద్యానికి ఆర్థిక సహాయం

మల్యాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామన్నపేటకు చెందిన వెల్ది రాధ అనే మహిళ కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతుండడంతో చికిత్స కోసం ఇదే గ్రామానికి చెందిన ఎస్‌ఆర్‌ఐ హ్యూమన్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల కోసం రూ.10వేలు అందజేశారు. ఈ మేరకు ఆదివారం ఫౌండేషన్ సభ్యులు రాధకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా సమకూరిన రూ.3వేలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రూ.4500 అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్లపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జల్గం ప్రవీణ్ ఆధ్వర్యంలో, చిన్నలింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, గుగ్రం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నర్సింగంగౌడ్, నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, పెద్దూరి తిరుపతి, సుద్దాల శ్రీనివాస్, బండి పరుశురాం, సుద్దాల కరుణాకర్, చుక్క రాజశేఖర్, ఎండీ హమీద్, సలీం, గణాది కిషన్, మాసిని మధు, గుగ్రం రామిరెడ్డి ఉన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి

జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంతసురేష్

రాయికల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంతసురేష్ అన్నారు. రాయికల్ మండలంలోని రాయికల్- రామాజీపేట రోడ్డు, రాయికల్-మైతాపూర్ రోడ్డు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అస్తవ్యస్త ప్రజా రవాణా చూసి చలించిపోయి కేసీఆర్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణాలకు చర్యలు చేపట్టిందన్నారు. రాయికల్ మండలంపై ప్రత్యేక దృష్టి సారించి మైతాపూర్ బ్రిడ్జికి రూ.2.95 లక్షలు, రాయికల్-రామాజీపేట బ్రిడ్జికి రూ.1.40 లక్షల నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో కవిత చొరవతో మంజూరు అయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సుమారు 70 శాతం వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. మిగతా 30 శాతం పనులు పూర్తి చేయించి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలనే సోయి ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు లేకుండా పోయిందన్నారు. కేసీఆర్, కవిత, కేటీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పక్షాన పోరాటం చేస్తామన్నారు. రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, పట్టణ అధ్యక్షుడు అనిల్, మడల మహిళా అధ్యక్షురాలు స్పందన పాల్గొన్నారు.

నిర్వాసితుల ఇళ్లకు నిధులు మంజూరు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పీసీసీ అధ్యక్ష హోదాలో వేములవాడ మండలం సంకెపల్లి, రుద్రవరం గ్రామంలో నిద్రించి సమస్యలు తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇళ్లు లేని మిడ్‌మానేరు నిర్వాసితులకు రూ.230 కోట్లు నిధులు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం ఆధ్వర్యంలో ముంపు గ్రామాల నిర్వాసితులు ఆదివారం నందికమాన్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాటి నుంచి నేటి వరకు నిర్వాసితుల సమస్యలపై పోరా టంలో ముందున్నది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని, నిర్వాసితులకు కడుపులో పెట్టి చూసుకున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. తనను నమ్మి నిర్వాసితులు ఓట్లు వేశార న్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయ కుండా నిర్వాసితుల సమస్యల పరిష్కా రానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాజన్న ఆలయ మెట్లపై నిలబడి అప్పటి సీఎం కేసీఆర్ నిర్వాసిత ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల రూ. 5 లక్షల 4 వేలు ఇస్తానని మాట ఇచ్చి తప్పారని గుర్తు చేశారు. ఆనాడు పీసీసీ హోదాలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు ముంపు గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల కింద రూ.5 లక్షలు అందజేస్తున్నారని తెలిపారు. ముంపు గ్రామాల పరిష్కారం కోసం ఏర్పా టు చేసిన సభకు హాజరైన బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేడిపల్లి సత్యం, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ ముంపు గ్రామాల సమ స్యలపై అనేక పోరాటాలు చేసి వారికి అండగా నిలిచారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముంపు గ్రామాల ప్రజలకు 4,696 ఇళ్లకు ఇందిరమ్మ కింద రూ.239 కోట్లు కేటాయిం చడం అభినందనీ యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల్లోనే ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన రూ. 5 లక్షలను మంజూరు చేసినట్లు చెప్పారు. అంతే కాకుండా రాజన్న ఆలయానికి బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. ప్రజల అనుగుణానికి అనుకూలంగా నడచుకునేదే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 20న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

వేములవాడ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిర్వాసితులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకున్నదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిడ్ మానేరు నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల 4 వేల రూపాయలు మంజూరు చేస్తానని కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని, కేసీఆర్ చేతిలో మోసపోయిన వారిని తాను ఆదుకుంటానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ముఖ్యమంత్రి కాగానే హామీ నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ మేరకు మిడ్ మానేరు నిర్వాసితులకు ఇందిరమ్మ పథకం కింద 4696 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు కృషి చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

టవర్ సర్కిల్‌లో ట్రాఫిక్ తిప్పలు

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టవర్ సర్కిల్‌లో ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తిప్పలు పడుతున్నారు. పట్టణంలో వ్యాపార కేంద్రమైన టవర్ సర్కిల్ ప్రాంతంలో నిత్యం వేలాది మం నిత్యావసరాల కొనుగోలుకు వస్తుంటారు. టవర్ ప్రాంతంలో రోడ్డుకు ఇరు వైపులా ద్విచక్ర వాహనాలు నిలుపుతుండగా, రోడ్డు మధ్యలో కూడా ద్విచక్ర వా హనాలను నిలుపుతున్నారు. రోడ్డుకిరువైపులా చిరు వ్యాపారులు కూర్చుని తమ వ్యాపారం నిర్వహించుకోవడం, రోడ్డు మధ్యలో బండ్లు పెట్టుకుని అమ్మకాలు జరుపడంతో రోడ్డు ఇరుకుగా మారుతోంది. టవర్ ప్రాంతానికి వెళ్తే బయట పడటానికి ఎక్కువ సమయం పడుతుండటంతో పట్టణవా సులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.


జనసంద్రంగా మారిన టవర్ సర్కిల్ ప్రాంతం

నియామక పత్రాల అందజేత

సిరిసిల్ల రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు ఆదివారం నియమాక పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర పద్మశాలి సంఘం సమావేశంలో సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన శ్రీదాగ మైసయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, సహాయ కార్యదర్శులుగా గుంటుక మహేష్, ఎల్లప్పను నియమించారు.

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించిందని, రైతులతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుచుతున్నాడని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నర్సింగరావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న రకాల వరి ధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు రూ. 500 బోనస్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ధాన్యం కొన్న వారం రోజులకే రైతుకు డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా కూడా ఇస్తామని రాష్ట్ర మంత్రులు స్పష్టం చేసినట్లు తెఇపారు. ఓర్వలేక మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లు రైతులను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి

మల్లాపూర్, నవంబరు, 17 (ఆంధ్రజ్యోతి) : అనుమతులు లేకుండా ఇసుకను తరలించిన, నిల్వ చేసిన కఠిన చర్యలు తప్పవని ఆదివారం మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామ శివారు నుంచి అక్రంగా ఇసుకను నిల్వ చేసిన లారీలు, టిప్పర్ల ద్వారా నిర్మల్ జిల్లాతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు తరలిస్తున్నారనే సమాచారం మేరకు శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. సాతారాం గ్రామ శివారు నుంచి అక్రమదారులు ఇసుకను తరలిస్తున్న లారీ, టిప్పరల సహాయంతో తరలించడానికి లోడు చేస్తునారు. అదే సమయంలో మల్లాపూర్ ఎస్సై కిరణ్, సిబ్బందితో అక్కడి వెళ్లగా గమనించిన అక్రమ వ్యాపారస్థులు లారీ, టిప్పరును వదిలి పెట్టి పారిపోయారు. నిల్వ చేసిన డంపులను రేవెన్యూ అధికారులకు అప్పగించి అక్రమ వ్యాపారస్థులపూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలి

ఏఈ శ్రీనివాస్


పైడిపెల్లి పొలం బాటలో మాట్లాడుతున్న ఏఈ శ్రీనివాస్

వెల్గటూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వెల్గటూర్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ కోరారు. ఆదివారం పైడిపల్లిలో విద్యుత్ ప్రమాదాలు నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ సీఎండీ ఆదేశాల మేరకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గ్రామాలలో రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదల నివారణకు రైతులు విధిగా మోటార్లకు స్టార్టర్లకు ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కుడి, ఎడమ కాలువకు పరిహారం రూ. 10 కోట్లు విడుదల

కథలాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సూరమ్మ చెరువుకు సంబంధించి నిర్మించనున్న కుడి, ఎడమ కాలువల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రు. 10 కోట్లు నష్టపరిహారం ప్రభుత్వం విడుదల చేసిందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాల రైతులకు చెందిన 500 ఎకరాల భూములు కోల్పోతున్నారు. గతంలో ఎన్నిసార్లు రైతులు విన్నవించుకున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లగా ఆదివారం నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. ఈ మేరకు కలెక్టర్ ఖాతాలో జమ చేశారని పేర్కొన్నారు. మొదటి విడత నిధులు విడుదల చేయడం పట్ల మండల రైతాంగం హర్షం వెలిబుచ్చుతోంది. కుడి, ఎడమ కాలువల పనుల ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్టయింది.

రాజన్నకు ఏటా రూ.100 కోట్లు ఇస్తామని మోసం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గతంలో కేసీఆర్ రాజన్న ఆలయానికి రూ.100 కోట్లు కేటాయిస్తామని మోసం చేసి రంగుల రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదీశారని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న వేములవాడలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు 10.30 గంటలకు వస్తారని, పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కేసీఆర్ ఏటా రూ.100 కోట్లు కేటాయిస్తామని మోసం చేశారని, తాము ఎక్కడా చెప్పకున్నా రూ.50 కోట్లు బడ్జెట్‌లో వేములవాడ ఆలయానికి కేటాయించామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలయ విస్తరణకు శంకుస్థాపన చేస్తారన్నారు. రాజన్న ఆలయం, వేములవాడ పట్టణ అభివృద్ధి సమాంతరంగా ఉంటుందన్నారు. నేతన్నల 30 సంవత్సరాల చిరకాల కోరికగా ఉన్న యారన్ డిపోను గత ప్రభుత్వంలో నంబరు 2గా ఉన్న యువరాజు కూడా తేలేకపో యాడన్నారు. తాము యారన్ డిపో ఏర్పాటు చేస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతు న్నారన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్నల కోసం కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయని, వాటిని కూడా మంజూరు చేస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభి స్తారన్నారు. 2018లో ముంపు గ్రామాల ప్రజలను కేసీఆర్ ఆశల పల్లకిలో ఉంచారని, డబుల్ బెడ్‌రూం కింద రూ.5 లక్షలు ఇస్తానని మోసం చేశారని అన్నారు. ఏ ఒక్కరికీ కూడా రూ.5 లక్షల పరిహారం ఇవ్వలేద న్నారు. ముంపు గ్రామాల సమస్యలపై పీసీసీ హోదాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేడిపల్లి సత్యం, లక్ష్మణ్ పోరాటా లు చేశారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముంపు గ్రా మాల ప్రజలకు 4696 ఇళ్లకు రూ.230 కోట్లు మం జూరు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన 11 నెలల్లోనే ముంపు గ్రామాల ప్రజలకు రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశామన్నారు. కలికోట సూరమ్మ చెరువుల, మర్రిపల్లి రిజర్వాయర్ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయని, మల్కపేట రిజర్వాయర్ కూడా ప్రారంభోత్సవానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి విజ యవంతం చేయాలన్నారు. సోమవారం వేములవాడలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించను న్నట్లు చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు హాజరుకాను న్నట్లు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

ఎమ్మెల్యేకు నిర్వాసితుల కృతజ్ఞతలు


ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

బోయినపల్లినవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మిడ్ మానేరు నిర్వాసితులు ఇళ్లు నిర్మించుకొనేందుకు ప్రభుత్వం 4696 ఇల్లు మంజూరు చేయడంపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ నాయకులు, నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకొని నిర్వాసితులకు ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు చెల్లిస్తామని మిడ్ మానేరు ముంపు గ్రామాలకు 4696 ఇళ్లు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో ముంపు గ్రామాల్లో ఇల్లు నిర్మించుకొని నిర్వాసితుల ప్రభుత్వం ఆదుకోవడంపై జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను నీలోజిపల్లిలో సన్మానించారు.

గ్రూప్-3 అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్

జగిత్యాల అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలో గ్రూప్-3 పరీక్షలు రాయడానికి వచ్చిన అభ్యర్థులకు వారి పరీక్ష కేంద్రాలు త్వరగా తెలుసు కునేందుకు వీలుగా జగిత్యాల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో జగిత్యాల పోలీసులు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో గ్రూప్-3 పరీక్షలు రాసే అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేందుకు అనువుగా కొత్త బస్టాండ్, చిన్న కెనాల్, పాత బస్టాండ్ ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అభ్యర్థులను సమయానికి పరీక్షా కేంద్రాలకు తరలించేలా ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. ప్రదానంగా వికలాంగులు, మహిళల కోసం ఉచితంగా ఆటోలను అందుబాటులో ఉంచడంతో పాటు ప్రతి అభ్యర్థిని సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు వెళ్లేలా చర్యలు చేపట్టామని అన్నారు.

ఈ హెల్ప్ డెస్క్‌లను జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్ పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా అడిషనల్ ఎస్పీ భీంరావు పరీక్షా సర శిని పరిశీలించడంతో పాటు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రూట్లలో సీఐ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జిగా ఉంచి ఎస్సై స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. పరీక్షా పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.



జగిత్యాల పట్టణంలో పోలీసులు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లు

21న హుండీల లెక్కింపు

మల్యాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం హుండీ సొమ్ములను గురువారం లెక్కింపు చేపట్టనున్నట్లు ఆలయ ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఈ నెల 8న నిర్వహించాల్సిన హుండీ లెక్కింపు అనివార్య కారణాలతో వాయిదా వేయగా మళ్లీ ఈ నెల 21న నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

కథలాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంభీర్‌పూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1983-84 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గ్రామ శివారులో పూర్వ విద్యార్థులంతా 40 సంవత్సరాల అనంతరం ఒక చోట కలుసుకుని బాల్యం నాటి తీపి గురుతులను నెమరువేసుకున్నారు. చిన్ననాడు ఆడీపాడిన జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణతో కూడిన విద్య గురించిను అనుభూతులను గుర్తు చేసుకున్నారు. గురువులను సత్కరించి పాదాభివందనం చేశారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు.

కొనసాగుతున్న ఇంటింటా సర్వే

మల్యాల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటా కుటుంబసర్వే ఆదివారం కూడా మండలంలో కొనసాగింది. మండల వ్యాప్తంగా గల 19 గ్రామాల పరిధిలో ఇప్పటి వరకు 65.20శాతం సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. సర్వేను జిల్లా, మండల స్థాయి అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో మండలంలో సర్వే ముగిసే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

బీర్‌పూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి బీర్‌పూర్ మండల నాయకులు ఆదివారం 20 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. యువతి వివాహ ఖర్చుల నిమిత్తం మండలంలోని మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు వారికి తోచిన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారపాక రమేష్, మహిపాల్‌రెడ్డి, మారుతి, సుమన్, హరీష్ ఉన్నారు.